



# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

శనివారం,
జనవరి 25, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




4 పథకాలపై

## నేడు కీలక భేటీ

**అధికారులు, మంత్రులతో సీఎం సమావేశం**

**పథకాల అమలు, ప్రారంభంపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం**

**లబ్ధిదారుల ఎంపిక మార్గదర్శకాలపై చర్చ**

**రాష్ట్రవ్యాప్తంగా 16,348 గ్రామ/వార్డు సభలు పూర్తి**

**జీహెచ్ఎంసీలో జరగనున్న వార్డు సభలు**

హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా పథకాలను ఈనెల 26వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు ప్రారంభించాలన్న దానిపై కీలకభేటీ జరగనుంది. దావోస్ పర్యటన ము గించుకొని శుక్రవారం హైదరాబాద్‌కు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి శనివారం అందుబాటులో ఉన్న మంత్రులతో సమావేశమవుతారు. ఈ నాలుగు పథకాలను జిల్లా స్థాయిలో కార్యక్రమాలు పెట్టి ప్రారంభించాలా లేక రాష్ట్రస్థాయిలో లాంఛనంగా ప్రారంభించాలా అన్న దానిపై

(మిగతా 2వ పేజీలో)


# 20 లక్షల పీఎంఏవై ఇళ్లు ఇవ్వండి

**మెట్రో విస్తరణకు సహకరించండి.. 'మూసీ' ప్రాజెక్టుకు చేయూతనివ్వండి**

**విద్యుత్ అప్పులపై వడ్డీ రేట్లు తగ్గించండి**

**కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి**

**పీఎంఏవై(యూ), పట్టణాభివృద్ధి, విద్యుత్‌పై ఖట్టర్ సమీక్ష**



హైదరాబాద్: ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 కింద తెలంగాణకు 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశ పట్టణ జనాభాలో 8% ప్రజలు తెలంగాణలో ఉన్నందున అర్బన్ యూనిట్లను ఎక్కువగా ఇవ్వాలని కోరారు. పీఎంఏవై (యూ), పట్టణాభివృద్ధి, విద్యుత్తు శాఖలపై మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ శుక్రవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథుకం గురించి సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. పీఎంఏవై 2.0లో చేరిన తొలి రాష్ట్రమైన తెలంగాణ.. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన డేటా, పూర్తి ప్రణాళికతో సిద్ధంగా ఉన్నందున 20 లక్షల ఇళ్లు కేటాయించాలని కోరారు.

**మెట్రో విస్తరణకు సహకరించండి**

హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టు విస్తరణకు సహకరించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ప్రతిపాదిత మెట్రో విస్తరణ ప్రణాళికను కేంద్రమంత్రి ముందుంచారు. నాగోల్-శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), రాయదుర్గం-కోకాపేట నియోపోలిస్ (11.6 కి.మీ.), ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.),

(మిగతా 2వ పేజీలో)



## సాహిత్యం, కళలతో సమాజం పురోగతి

**హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**ప్రజల స్నేహాభిమానాలు, కవిత్వానికి హైదరాబాద్ ప్రతీక**

**'సిటీ ఆఫ్ డిస్కవరీ'గా నిలిచినందునే వేగంగా అభివృద్ధి**

**త్వరలో ఈశాన్య భారతం - హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్**

హైదరాబాద్: సమాజం పురోగతి సాధించాలంటే సాహిత్యం, కళల అవసరం ఎంతైనా ఉందని గవర్నర్ డాక్టర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. ఇవి చిరస్థాయిగా నిలిచిపోతాయని, సాహిత్యం, పుస్తకాలనేవి అంతర్ధానం కావని తాను బలంగా విశ్వసిస్తున్నా నని చెప్పారు. అచ్చయిన పుస్తకం ద్వారా సాహి త్యం ఓ రిజర్వాయర్‌గా నిలిచి అవసరానికి అక్కరకు వస్తుందని భావిస్తున్నట్టు తెలిపారు. సాహిత్యం, కళలు అనేవి లేకుండా జీవితం పరిపూర్ణం కాదన్నారు. డిజిటల్ పద్ధతిలో, ఆడియో బుక్ లేదా స్మార్ట్‌ఫోన్‌లో అయినా పుస్తకాలు చదవడం మంచిదేనని పేర్కొన్నారు. తనకు మాత్రం సంప్రదాయ పద్ధతుల్లో పుస్తకాన్ని చేతబూని చదవడాన్ని మించిన అనుభూతి మరొకటి లేదన్నారు. పుస్తకం చదవడం ద్వారా నేరుగా రచయితతో సంభాషిస్తున్నట్టు ఉంటుందని చెప్పారు. శుక్రవారం సత్వ నాలెడ్జి సిటీలో 'హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్%-%2025'ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. 'పెద్ద పెద్ద భవనాలు, కట్టడాలకే కాదు ప్రజల స్నేహాభిమానాలు, కవిత్వానికి హైదరాబాద్ ప్రతీక. 'సిటీ ఆఫ్ డిస్కవరీ'గా నిలిచినందునే నగరం

(మిగతా 2వ పేజీలో)

## ఒక్క చుక్కా తరలించలేదు

**200 టీఎంసీలు తరలించినట్టు హరీశ్ పచ్చిఅబద్ధాలు**

**గోదావరి-బనకచర్లను వ్యతిరేకిస్తూ ఇప్పటికే కేంద్రానికి లేఖలు**

**హరీశ్‌రావు ఆరోపణలకు కౌంటర్ ఇచ్చిన మంత్రి ఉత్తమ్**



హైదరాబాద్: 'గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును ఏపీ నిర్మించి 200 టీఎంసీలు తరలించుకుపోతుంటే మేము మౌనంగా ఉన్నామని మాజీమంత్రి హరీశ్‌రావు పచ్చి అబద్ధాలు, అసత్యాలను జనంలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. అసలా ప్రాజెక్టు నిర్మాణమే జరగలేదు. 200 టీఎంసీలు కాదుకదా ఒక్క చుక్కనీరు ఎవరూ తీసుకుపోలేదు'అని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. హరీశ్‌రావు చేసిన ఆరోపణలను ఖండిస్తూ శుక్రవారం రాత్రి సచివాలయంలో విలేకరులతో మాట్లాడారు. గోదావరి%-%బనకచర్ల ప్రాజెక్టుకు నిధుల కోసం ఏపీ సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాస్తే ఆ లేఖను ఆమె కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు పంపించారని వివరించారు. ఏపీ పునర్విభజన చట్టానికి వ్యతిరేకమైన ఈ అక్రమ ప్రాజెక్టుకు నిధులు కేటాయించొద్దని కోరుతూ తాము నిర్మలా సీతారామన్, సీఆర్ పాటిల్‌కు ఇప్పటికే కౌంటర్ లేఖలు రాశామని స్పష్టం చేశారు. 'ఈ అంశంపై అఖిలపక్షం పెట్టాలని అడగడానికి వారెవరు ? పిలవాలో లేదో మేము నిర్ణయం తీసుకుంటాం.. అబద్ధాలు మాట్లాడి పిలవమంటే ఎలా?'అని హరీశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**బీఆర్ఎస్ పాలనలో తెలంగాణకు కోలుకోలేని నష్టం..**

'బీఆర్ఎస్ హయాంలో తెలంగాణకు నీటి కేటాయింపుల్లో అన్ని విధాలుగా తీవ్రమైన నష్టం జరిగింది'అని ఉత్తమ్ అన్నారు. ఆ నష్టాలను పూడ్చడానికి

(మిగతా 2వ పేజీలో)



## ఎన్టీఆర్ రాజకీయాల్లో పెనుమార్పులు తెచ్చారు: కిషన్‌రెడ్డి

**ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు తెచ్చారన్న కేంద్రమంత్రి**

**బీహార్‌లో కర్పూరీ ఠాకూర్**

**అద్భుతమైన పాలన అందించారన్న కిషన్ రెడ్డి**

**అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ ఓడించిందన్న కిషన్ రెడ్డి**

## రాజకీయాలకు గుడ్ బై



**విజయసాయిరెడ్డి సంచలన ప్రకటన ... అదే బాటలో అయోధ్య రామిరెడ్డి**

**రాజకీయాల నుంచి తప్పుకుంటున్నా అంటూ ట్వీట్**

# దేవరకొండ 20వ వార్డులో ప్రజాపాలన

**అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు**

**ప్రజలకు ఎలాంటి విజ్ఞప్తులు అభ్యంతరాలు సంబంధిత అధికారులు తెలుపాలి**

**20వ వార్డు కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్**




దేవరకొండ జనవరి 24 వార్త మిర్రర్ : ప్రజా పాలనలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందించే విధంగా కృషి చేయడం జరుగుతుంది దేవరకొండ పట్టణ 20వ వార్డు కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్ అన్నారు. దేవరకొండ పట్టణంలో శుక్రవారం నాడు పట్టణంలోని 20వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ మున్సిపల్ కమిషనర్ వై.సుదర్శన్ హాజరయ్యారు. ఈ ప్రజా పాలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ వార్డులో ప్రజలకు సంక్షేమ పథకాల అర్హత జాబితా తదితర వివరాలను పరిశీలించి ప్రజలతో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ప్రజలకు ఎలాంటి విజ్ఞప్తులు అభ్యంతరాలు ఉన్న సంబంధిత అధికారులకు తెలపాలని వారు కోరారు. అనంతరం 20వ వార్డు కౌన్సిలర్ కొండ్ర శ్రీశైలం మల్లీశ్వరి యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల లో ఇచ్చిన లను ఆరు గ్యారెంటీల లో ఇప్పటికే ఫ్రీ బస్సు , 500 రూపాయల సబ్సిడీ గ్యాస్, 200 యూనిట్ కరెంటు, రుణమాఫీ వంటి కార్యక్రమాలు అమలు చేయడం జరిగింది. ఈనెల 26వ తేదీ నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలకు ప్రారంభించడం జరిగింది ఇందులో రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు పథకాలను అమలు చేయడం జరుగుతుంది అందులో భాగంగా ప్రతి వార్డ్ లో సభలను ఏర్పాటు చేయడం జరిగింది ఇందులోని గతంలో వార్డ్ సభలో నమోదు చేసుకోలేని వారికి మరొక అవకాశం కల్పించడం జరుగుతుంది అని ఆమె అన్నారు. 20 వ వార్డ్ సభ లో అర్హులైన వారికి ఎంపిక చేసి వారికి ఈ సంక్షేమ పథకాలను అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ప్రజా పాలనలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందించే విధంగా కృషి చేయడం జరుగుతుంది ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు. అదేవిధంగా వార్డ్ అర్హులైన లబ్ధిదారులకు ఎంపిక చేసి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకోవడానికి 5 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరుగుతుందని ఆమె చెప్పారు. ఇళ్ల స్థలాలు లేని వారికి కూడా త్వరలోనే ఇండ్లను నిర్మించుకోవడానికి స్థలాన్ని కేటాయించడం జరుగుతుంది తెలిపారు. అలాగే రేషన్ కార్డు లను కూడా అర్హులైన వారికి ఎంత జరుగుతుంది కొత్తగా వివాహం చేసుకున్న వారికి కూడా రేషన్ కార్డును అందించే విధంగా కృషి చేయడం జరుగుతుంది. ఏదైనా చిన్న చిన్న పొరపాటు జరిగి రేషన్ కార్డు రానివారు మరొకసారి ఈ ప్రజా పాలనలో గ్రామసభ నందు నమోదు చేసుకుంటే వారికి కూడా త్వరగా రేషన్ కార్డు వచ్చే విధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా గతంలో గత ప్రభుత్వ హయాంలో డబల్ బెడ్ రూమ్ లో డిప్పు ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ఫిబ్రవరి నెలలో వారికి కూడా ప్రభుత్వం ఇండ్లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు ఎవరు అధైర్యపడవద్దు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు అందించే విధంగా కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ సంక్షేమ పథకాలలో అవకాశం కలిపించి ఇందిరమ్మ ఇల్లు లో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించే విధంగా కృషి చేయాలి అని కోరారు. ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాల కొరకు నమోదు చేసుకోలేని వారు ఈ అవకాశం కల్పించడం జరుగుతుంది ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సభ్యులను తీసుకొని నమోదు చేసుకోగలరు వారికి కూడా త్వరలో ఈ సంక్షేమ పథకాలను అందించే విధంగా ప్రభుత్వం సహాయశక్తుల కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సంబంధిత అధికారులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ దావోస్ పర్యటన చారిత్రాత్మకం: తేళ్ల శ్రవణ్ కుమార్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 24.... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన చరిత్రలో నిలిచిపోతుందని టీపీసీ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ రాష్ట్ర అధ్యక్షుడు తేళ్ల శ్రవణ్ కుమార్ కొనియాడారు. దేశ చరిత్రలో ఏనాడూ లేని విధంగా అంతర్జాతీయ స్థాయిలో ఒక రాష్ట్ర కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పి రూ. 1,78,950 కోట్ల పెట్టుబడులను తీసుకువచ్చిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందని ప్రశంసించారు. రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షల ఉద్యోగాలు ఈ పెట్టుబడులతో లభిస్తాయని చెప్పారు. రాష్ట్రంలో సకల జన అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజలు రేవంత్ రెడ్డి వెంటనే నిలుస్తారని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రమంతా కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని స్పష్టం చేశారు.






## గ్రామ సభల్లో దరఖాస్తు చేయనివారు కార్యదర్శి, మండల ఆఫీస్ లో ఇవ్వాలి

మిర్యాలగూడ, జనవరి 24:-(వార్తమిర్రర్) : ప్రభుత్వ నాలుగు సంక్షేమ పథకాలు రాని వారు దరఖాస్తులు చేసుకో వాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, ముఖ్య కార్యనిర్వాహణాధికారి జిల్లా ప్రజా పరిషత్తు ఎన్.ప్రేమకరన్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామపంచాయతీలో జరిగిన గ్రామసభలో నాలుగు పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు నోటీసు బోర్డుపై ప్రదర్శించారు. దరఖాస్తు చేసుకున్న పేర్లు సంబంధిత అధికారులు ప్రజలకు వినిపించి ఆ దరఖాస్తులలో అర్హులు, అనర్హులను గుర్తించామని ఎంపిడిఓ ఏం.శేషగిరిశర్మ తెలిపారు. ఇది మంజూరి జాబితా కాదన్నారు. ఇంకా ఎవరైనా దరఖాస్తు చేయదలచుకున్నచో దరఖాస్తులు గ్రామసభలో ఇవ్వమనీ సబ్ కలెక్టర్, సిఇఓ అన్నారు. గ్రామసభకు రానివారు గ్రామపంచాయతీ కార్యదర్శికి గాని లేదా మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీఓకి గాని సమర్పించాలన్నరు. 4 పథకాలు అర్హులైన వారికి అందజేస్తామన్నారు. 4 సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతాయని అర్హులందరూ పూర్తయినంత వరకు సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. శ్రీనివాస్ నగర్ గ్రామ పంచాయతీ జిల్లా రాష్ట్ర స్థాయి పంచాయతీ అవార్డులు దక్కించుకున్నందుకు సబ్ కలెక్టర్, జడ్పి సీఈఓ గ్రామ ప్రజలను పూర్వపు పాలకవర్గం సభ్యులను అందరికీ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బి. దేవ్ సింగ్, డిఎల్పిఓ రాఘవరావు, గ్రామ ప్రత్యేక అధికారి, నీటిపారుదల శాఖ డిఇఇ వెంకటరమణ, గ్రామ కార్యదర్శి భద్రయ్యలు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఓటర్ దినోత్సవం



దేవరకొండ జనవరి 24 వార్త మిర్రర్ : ఓటు హక్కు మనందరి బాధ్యత అని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు దేవరకొండ పట్టణంలోని స్థానిక కృష్ణవేణి పాఠశాలలో ఓటర్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ప్రజాస్వామ్యంలో ఓటరు ప్రాముఖ్యత గురించి వ్యాసరచన ఉపన్యాస పోటీలను పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ద్వారా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే బాధ్యత ప్రతి ఒక్క భారతీయ పౌరులంపై ఉందని ఓటు హక్కు గొప్పదనం గురించి ప విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్ వైస్ ప్రిన్సిపల్ సేల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## కృష్ణవేణి పాఠశాలలో ఖేల్-మెల్ క్రీడా సంబరాలు



దేవరకొండ జనవరి 24 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలోని స్థానిక కృష్ణవేణి పాఠశాలలో విద్యా సంవత్సరం లో భాగంగా శుక్రవారం నాడు ఖేల్- మెల్ క్రీడా సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ మండల విద్యాశాఖ అధికారి మాతృనాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాతృనాయక్ మాట్లాడుతూ క్రీడలు శారీరక శ్రమ కలిగి మానసిక దృఢత్వానికి ఎంతో తోడ్పడుతాయని నాయకత్వ పటిమ అలవడుతుందని ఆయన అన్నారు. క్రీడలలో నైపుణ్యత ఆత్మస్థైర్యం వారి జీవిత గమ్యాలకు మరింత దోహదపడతాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు డైరెక్టర్ రాజకుమార్ రెడ్డి ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్ వైస్ ప్రిన్సిపల్ అన్వర్ హుస్సేన్ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 4 పథకాలపై నేడు కీలక భేటీ



నిర్ణయం తీసుకుంటారని ప్రభుత్వ వర్గాల ద్వారా తెలిసింది. లబ్ధిదారుల ఎంపిక విషయంలో కూడా ఆ సమావేశంలోనే స్పష్టమైన మార్గ దర్శకాలు జారీ చేస్తారని, అదే సమయంలో లబ్ధిదారుల సంఖ్యపై కూడా పూర్తిస్థాయిలో స్పష్టత వచ్చే అవకాశమున్నట్టు తెలిసింది. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి గ్రామసభల్లో పేర్లు చదవడంపై కొన్ని జిల్లాల్లో లబ్ధిదారులు ఆందోళన చేయడం, అధికారుల తీరుపై అసహనం, ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి విదితమే. మంత్రులతో సమావేశానంతరం పథకాల ప్రారంభానికి సంబంధించిన పూర్తిస్థాయి షెడ్యూల్ విడుదల చేయనున్నట్టు సమాచారం. నాలుగు రోజుల గ్రామసభలు పూర్తి: ఇందిరమ్మ ఇళ్లతోపాటు ఇతర మూడు పథకాలకు సంబంధించి గ్రామస్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన గ్రామసభలు శుక్రవారంతో ముగిశాయి. రాష్ట్రంలో మొత్తం 16,348 గ్రామ/వార్డు సభలు పూర్తయ్యాయని ప్రభుత్వం ప్రకటించింది. జీహెచ్‌ఎంసీ పరిధిలో మాత్రం వార్డు సభలు మరికొన్ని రోజులు జరగనున్నాయి. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు జరిగిన ఈ సభల్లో ఆయా పథకాల కోసం వచ్చిన దరఖాస్తుల వివరాలు, లబ్ధిదారుల జాబితాలను చదివి వినిపించిన అధికారులు పలు పథకాల కోసం మళ్లీ ప్రజల నుంచి కొత్తగా దరఖాస్తులు కూడా తీసుకున్నారు. ప్రధానంగా రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం లక్షల సంఖ్యలో దరఖాస్తులు అందినట్టు సమాచారం. ఈ దరఖాస్తులను వడపోసిన తర్వాతే పూర్తిస్థాయి లబ్ధిదారుల జాబితా సిద్ధమవుతుందని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం విదితమే. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన గత సంవత్సరంలో నిర్వహించిన ప్రజాపాలన సమావేశాల్లో 83 లక్షల దరఖాస్తులు రాగా, అందులో 30 లక్షల మంది అర్హులుగా తేల్చారని, అందులోనూ తొలి విడతలో భాగంగా అత్యంత పేదలు, వితంతువులు, ఒంటరి మహిళలు, ట్రాన్స్‌జెండర్లు, గిరిజనులకు ప్రాధాన్యమివ్వాలని, వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్టు సర్టిఫికెట్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది.

రేషన్‌కార్డులకు సంబంధించి 6.85లక్షల మంది లబ్ధిదారుల జాబితాను గ్రామసభల్లో చదివి వినిపించారు. ఇందులో అభ్యంతరాలు వచ్చిన దరఖాస్తులను, గ్రామసభల్లో కొత్తగా వచ్చిన దరఖాస్తులను పునఃపరిశీలించనున్నారు. ఆ తర్వాతే కొత్త రేషన్‌కార్డుల లబ్ధిదారుల తుది జాబితా తయారు చేయనున్నారు. రైతు భరోసా కోసం ఈనెల 16 నుంచి 20వ తేదీవరకు గ్రామస్థాయిలో సాగు యోగ్యం కాని భూముల గుర్తింపు ప్రక్రియ జరిగింది. ఈ ప్రక్రియలో భాగంగా 10%-%15 లక్షల ఎకరాలు సాగు యోగ్యం కావని తేల్చినట్టు తెలిసింది. ఆత్మీయ భరోసా కింద 10 లక్షల మంది వరకు అర్హులను గుర్తించారని, వీరికి తొలి విడతలో భాగంగా అవసరమయ్యే నిధుల చెక్కును కూడా విడుదల చేస్తారని ప్రభుత్వ వర్గాల ద్వారా తెలిసింది.

### సీఎం రేవంత్‌కు ఘన స్వాగతం

శంషాబాద్: దావోస్‌లో మూడురోజుల పర్యటన ముగించుకొని వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. విమానాశ్రయ లాంజ్‌లో ఎమ్మెల్యేలు శాలువాలతో సీఎంను సత్కరించారు.



## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్

డిండి జనవరి 24 వార్త మిర్రర్ :::: డిండి మండలం ఎర్రారం గ్రామం పంచాయతీ లోని ఎం.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్ నందు గోనబ బోయినపల్లి కి చెందిన వరిమల మల్లేష్- సరిత కుమారుడు కుమార్తె అలేఖ్య, బాబిక్ నూతన పట్టు వస్త్రలంకరణ మహోత్సవంలో దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ కాంగ్రెస్ నాయకులు సిరాజ్ ఖాన్, డిండి మండలం కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ యాదవ్, డిండి ఎస్సై రాజు, గోరబోయినపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్యం, కళలతో సమాజం పురోగతి



అభివృద్ధి చెందుతోంది. హైద రాబాదీలు సాహిత్యం, కవిత్వంతో మమేకమై ఉన్నారు. కళలు, సంస్కృతి, సాహిత్యాల సంగమంగా హైదరాబాద్ సాహిత్యోత్సవం (లిటరరీ ఫెస్టివల్) నిలుస్తోంది. త్రిపురకు చెందిన నాకు.. తాత, తల్లి చిత్రకారులు కావడంతో కళలు, సాహిత్యంపై అభిమానం పెరిగింది. కళలు, సాహిత్యం అనేవి సృజనాత్మక స్ఫూర్తితో జీవితానికి పరిపూర్ణతను అందిస్తాయి. పుస్తకం ద్వారా మనల్ని మనం తెలుసుకోవడంతో పాటు ప్రపంచాన్ని కూడా కనుక్కోవచ్చు. ఇటీవలి కాలంలో పుస్తకాల పఠనం తగ్గిపోయిందని, తమ పుస్తకాలు అమ్ముడుపోవడం లేదంటూ హైదరాబాద్ బుక్ ఫెయిర్ సందర్భంగా రచయితలు వాపోయారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని వివాహ వార్షికోత్సవాలు, పిల్లల పుట్టినరోజులు, ఇలా వివిధ సందర్భాల్లో పుస్తకాలను బహుమతులుగా ఇవ్వొచ్చునని సూచించా. 'ఏక్ భారత్%-%శ్రేష్ఠ్ భారత్'స్ఫూర్తితో త్వరలో రాజ్‌భవన్‌లో 'ఈశాన్య భారత్%-%హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్'నిర్వహిస్తాం..'అని గవర్నర్ తెలిపారు. సీనియర్ నటి షబానా అజ్మీ మాట్లాడుతూ..'స్మార్ట్‌ఫోన్లు, టాబ్‌లు, ఇతర డిజిటల్ పరికరాలకు పిల్లలు అతుక్కుపోతున్నారు. అయితే వారు పుస్తకాలు చదివే అలవాటు మరవడానికి పెద్దలదే బాధ్యత అని నేను నమ్ముతా. పెద్దవారు పుస్తకాలను చదివే అలవాటును మరిచిపోతే ఇక పిల్లలేం చేస్తారు. పెద్దలు నాటకాలు చూడడానికి, సాహిత్య సభలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు, కళా ఉత్సవాలకు వెళ్లకపోతే ఇక పిల్లలకేం అలవడుతుంది..'అని వ్యాఖ్యానించారు. పుస్తకమనేది భాషను పెంపొందించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని ఆమె చెప్పారు. 'హైదరాబాద్ అంటే నాకెంతో అభిమానం. ఇక్కడ ప్రగతిశీల రచయితల సమావేశంలోనే నా తల్లిని నా తండ్రి ఖైఫీ అజ్మీ కలుసుకున్నారు. మఖ్దూం మొహియుద్దీన్, సర్వర్ డండా, పుష్పమిత్ర ఇతర ప్రగతిశీల, విప్లవ కవులకు కేంద్రంగా హైదరాబాద్ నిలిచింది..'అని పేర్కొన్నారు. ఫెస్టివల్ కమిటీ చైర్‌గా పరిశ్రమలు, ఐటీశాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్‌రంజన్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. అమితాదేశాయ్, డాక్టర్ టి.విజయ్‌కుమార్, డాక్టర్ కిన్నెర మూర్తి తదితరులు పాల్గొన్నారు. తాను భారతీయ సినిమాలు చూస్తూ పెరిగినట్లు గౌరవ అతిథి, లిథువేనియా రాయబారి డయానా మికెవిసీన్ చెప్పా రు. భారతీయ భాషలకు పెద్ద అభిమానినని, సంస్కృతం, హిందీ నేర్చుకుంటున్నానని తెలిపారు. 1999లో విద్యార్థినిగా, 2023లో మరోసారి హైదరాబాద్‌ను సందర్శించానన్నా రు. నయా భారత్‌కు చిహ్నంగా ఈ నగరం నిలుస్తోందంటూ ప్రశంసించారు. తాను వృత్తిగతంగా రాయబారినైనా చాలా పుస్తకాలు చదువుతానన్నారు. భారత్‌పై పుస్తకం రాయాలని అనుకుంటున్నట్టు తెలిపారు. 'సాగర సంగమం'సినిమాను అందులోని 'మౌనమేలనోయి..'పాటను డయానా గుర్తుచేసుకోగా ఆహూతులు చప్పట్లతో హర్షం వెలిబుచ్చారు.





# హయత్‌నగర్‌పై మంచు దుప్పటి

**10 గంటల వరకు మంచు కమ్ముకోగా హైవేపై వాహనాలకు తీవ్ర ఇబ్బందిగా మారింది.!**

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : హయత్ నగర్ లో శుక్రవారం పొగ మంచు తీవ్రత కొనసాగింది, 10 గంటల వరకు దట్టంగా కురిసింది, పొగ మంచు కారణంగా హైవేపై వాహనాలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడ్డది, ఓ ఆర్ ఆర్ నుంచి అంబర్పేట్, హయత్ నగర్, ఎల్బీనగర్ ప్రాంతాల్లో 10 గంటల వరకు పొగ మంచు దట్టంగా కురిసింది దీంతో 11 గంటల తర్వాత గాని సూర్యకిరణాలు కనిపించలేదు, ఇలాగే గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గడంతో చలికి వణుకుతున్నారు జనం, ఎక్కడ చూసినా ఉన్ని దుస్తులు ధరిస్తూ.! చలిమంటలు వెలిగిస్తూ ఉపశమనం పొందుతున్నారు నగర ప్రజలు

## ఆడపిల్లల విద్యను ప్రోత్సహించాలి

వార్త మిర్రర్ జగిత్యాల నియోజకవర్గం ప్రతినిధి జనవరి 24 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయులు పొన్నం రమేష్ మాట్లాడుతూ ఆడపిల్ల పుట్టిన తర్వాత అనేక ఆంక్షలు విధిస్తున్నారు. వాటిని నిర్మూలించి ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టి సారించే దిశగా భారత ప్రభుత్వం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం 2008 జనవరి 24న ప్రారంభించడం జరిగింది. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నారని అన్నారు. బాలికల గురించి అసమానత్వం విద్య పోషణ చట్టపరమైన హక్కులు బాల్యవివాహాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారు. అంతేకాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రేమలో వ్యత్యాసాన్ని చూపకూడదని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ మల్లేశం,



గంగ జమున, సత్యనారాయణ, అలీ, రాజా నాగరాజు, తిరుమల, సామల గంగాధర్, వనిత పారిపెల్లి గంగాధర్, యాస్మిన్ ఫాతిమా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్





సంస్థాన్ నారాయణపూర్ జనవరి 24:( వార్త మిర్రర్) : యదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలం జనగాం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల స్థాయి జనగాం ప్రీమియర్ లీగ్ సీజన్ 2 కబడ్డీ పోటీలను బిఆర్ఎస్ నాయకులు గుడిమల్కాపూర్ మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గడ్డం మురళీధర్ రెడ్డి కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యం తోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్రి నర్సింహ,గ్రామ శాఖ అధ్యక్షులు ఎదటి తిరుమలేష్ జనగాం ప్రిమియరి లీగ్ సీజన్ 2(జేపీల్) వ్యవస్థాపకులు బైకని సైదులు,బిఆర్ఎస్వై మండల ప్రధాన కార్యదర్శి గడ్డం నరేష్,నాయకులు గడ్డం ముత్యాలు, తండ యాదయ్య,గడ్డం అంజయ్య,గడ్డం స్వామి,అనిల్,సాయి కుమార్,ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో భరతమాత విగ్రహం ఏర్పాటు చెయ్యాలని వినతి

వార్త మిర్రర్ జగిత్యాల నియోజకవర్గం ప్రతినిధి జనవరి 24 : భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో..జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువల జ్యోతి ని కలసి పట్టణంలో భరతమాత ' విగ్రహం ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులూ మాట్లాడుతూ..జిల్లా కేంద్రంలో భరతమాత ' విగ్రహం ఏర్పాటుకై ప్రత్యేక చొరవ తీసుకోవలని కోరారు. అలాగే జాతీయ చిహ్నాలను గౌరవించడం, స్వాతంత్ర్య సమరయోధుల పట్ల గౌరవం మరియు మన గొప్ప భారత మాతను ఎల్లప్పుడూ స్మరించుకోవడం ప్రతి భారతీయుడు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ సి ఎస్ రాజు, పుప్పాల సత్యనారాయన, అక్కినపెల్లీ కాశీనాదం, సింగం గంగాధర్, నరేందుల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, బండారి మల్లికార్జున్, గదాసు భూమయ్య, రామచంద్రం, విక్రమ్ రెడ్డి, బొందుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బైరాపూర్ సైదులు దేవుని(దర్గా) గంధోత్సవం



### ముఖ్య అతిథిగా హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ & టాస్క్ - సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

అమంగల్ ప్రతినిధి శివ జనవరి 24 వార్త మిర్రర్ : వెల్దండ మండలం భైరాపూర్ గ్రామంలో జరుగుతున్న సైదులు దేవుడు(దర్గా) గందోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దర్గా వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే సైదులు దేవుని(దర్గా) గందోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని... మున్ముందు ఇలాంటి ఉత్సవాలు ఇంకా గణంగా జరుపుకోవాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ సంధర్బంగా గందోత్సవంలో పాల్గొన్న భక్తులు,గ్రామస్తులు మాట్లాడుతూ... బిసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సైదులు దేవుని దర్గా వద్దకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఐక్యత ఫౌండేషన్ ద్వారా 2.50.లక్షల రూపాయలతో రేకుల షెడ్ నిర్మాణం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ... ఎల్లపుడు ఆ దేవుని ఆశీర్వాదాలు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో... ఐక్యత ఫౌండేషన్ సభ్యులతో పాటు... గ్రామస్తులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజా బహదర్ వెంకట రామారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నాచారం, జనవరి 24, వార్త మిర్రర్ : మల్లాపూర్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తాలో శ్రీ రాజా బహదర్ వెంకట రామారెడ్డి విగ్రహావిష్కరణ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ శ్రీ రాజ బహదూర్ వెంకటరామిరెడ్డి సేవలను కొనియాడుతూ మనము కూడా అతని ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని అన్ని విధాల నేను సహాయం చేస్తానని తెలిపారు. కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డిలంతా ఐక్యంగా ఉంటూ అందరి పట్ల సేవ తత్పరతతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారి నీలం రెడ్డి, పావని రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మైపాల్ రెడ్డి, సంఘం అధ్యక్షుడు కాసం రాజారెడ్డి, జనరల్ సెక్రెటరీ దోమ శ్రీనివాసరెడ్డి, ఆరకాల పద్మా రెడ్డి, ధర్మారెడ్డి, రంగారెడ్డి, ముత్యం రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, దయాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నర్సిరెడ్డి, శైలేష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కీ,శే నల్లపరాజు సహదేవ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : యాదాద్రి జిల్లా నారాయణపురం మండలం సర్వేల్ గ్రామం బిఆర్ఎస్ వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్ గారి తండ్రి నలపరాజు సహదేవ ఇటీవలే మరణించడంతో వారి స్వగ్రామం సర్వేల్ లోని తన నివాసానికి వెళ్లి వారి చిత్ర పటానికి పులమాల వేసి నివాళు లు అర్పించిన,మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ మర్రిగుడం మాజీ జెడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి, చిమిర్యల మాజీ సర్పంచ్ దొనురి జైపాల్ రెడ్డి కొండ గిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రోజూ కనీసం 30 నిమిషాలపాటు వాకింగ్-వ్యాయామాలు చేయాల్సిందే..!

హయత్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : మనం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ పౌష్టికాహారాన్ని తీసుకోవడంతోపాటు వేళకు భోజనం చేయాలి. అలాగే సరైన వ్యాయామం లేదా శారీరక శ్రమ కూడా ఉండాలి. అప్పుడే మనకు రోగాలు రాకుండా ఉంటాయి. అకస్మాత్తుగా అనారోగ్యాల బారిన పడకుండా ఉంటాం. అయితే వ్యాయామం విషయానికి వస్తే అన్నింటిలోనూ వాకింగ్ ను ఉత్తమమైన వ్యాయామంగా చెప్పవచ్చు. దీన్ని ఏ వయస్సు వారైనా చేయవచ్చు. ఇందుకు డబ్బు వెచ్చించాల్సిన పనిలేదు. వాకింగ్ అనేది సహజసిద్ధమైన తేలికపాటి వ్యాయామం. ప్రస్తుతం ఉరుకుల పరుగుల బిజీ జీవితం కారణంగా చాలా మంది వ్యాయామం చేయడం లేదు. కానీ రోజుకు కనీసం 30 నిమిషాల పాటు అయినా సరే వాకింగ్ చేయాలని వైద్య నిపుణుల చెబుతున్నారు. రోజుకు కనీసం 30 నిమిషాల పాటు వాకింగ్ చేస్తే ఎన్నో లాభాలను పొందవచ్చని వారు అంటున్నారు.

## అత్యంత శక్తివంతమైన ఆయుధం చదువు... అందరికీ ఇదే విధంగా కృషి చేద్దాం!

### స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : అంతర్జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ. పాఠశాల విద్యకు మరింత సమగ్రమైన విద్యా విధానాన్ని తీసుకొని, దేశంలో రాష్ట్రంలో మెరుగైన విద్య సంస్కరణలు చేపట్టాలని అన్నారు, మెరుగైన సమాజాన్ని సృష్టించడంలో విద్య యొక్క విలువను నొక్కి చెప్పే ఒక సంఘటన అంతర్జాతీయ విద్యా దినోత్సవం, ప్రపంచవ్యాప్తంగా పాటించే ఈ రోజు విద్య సార్వత్రిక ప్రాచుర్యతను పెంపొందించడానికి దాని పరివర్తన స్వభావతపై అవగాహనను పెంచడానికి, ఎవ్వరు వెనుకబడి పోకుండా ఉండేలా సమగ్రమైన సమానత్వ విద్యకు మద్దతు ఇవ్వడానికి అంకితం చేయబడిందని అన్నారు, మనిషి ఎదుగుదలను నిర్దేశించేది చదువు, మనిషిని మహెూన్నత వ్యక్తిగా మార్చేది చదువు, ప్రపంచాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధం చదువు, అంతర్జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని అందరికీ విద్య అదే విధంగా కృషి చేయాలని అన్నారు, స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్, విద్యావేత్త రాపర్తి సురేష్ గౌడ్,

## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా



సంస్థాన్ నారాయణపూర్ జన వరి 24:( వార్త మిర్రర్ ) గ్రామీణ ప్రాంతాల్లోనూ యువతీ యువకులు నూతన ఓట్లను నమోదు చేసుకో వాలి అని గొల్లూరియాదగిరి సాగర్ సంస్థాన్ నారాయణపురం మండల బిజెపి ఉపాధ్యక్షులు తెలిపారు అదేవిధంగా ఓటు హక్కును వినియోగించు కోవాలి. ప్రజల ఆకాంక్షలకు అనుకునగా పాలించగలిగే నిబద్ధత కలిగిన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలి.ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగితే ప్రజాస్వామ్య పరిదవిల్లినట్టు,ఓటింగ్ శాతం తగ్గడం అనేది ప్రజాస్వామ్య స్వేచ్ఛను హరించడమే అవుతుంది.ఓటు అనే వజ్రాయుధం ను వినియోగిస్తేనే రాజ్యాంగం యొక్క ఫలాలు సక్రమంగా అందుతాయి.ప్రలోభాలకులేనిఎన్నికలు జరపడం కోసం యువతరం ముందుకు కదలాలి. అని తెలిపారు

# వేల గొంతులు, లక్ష డప్పులు సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలి - మాదిగ సంఘాలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 24 ....భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పు మేరకు వెంటనే ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకురావాలనీ మాదిగ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం లాలాపేట ఇసుకబాయి వద్ద మాదిగలు సన్నాహక సమావేశం అయ్యారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరీ 7న నిర్వహించతలపెట్టిన ' వేల గొంతులు, లక్ష డప్పుల ' భారీ సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయడానికి జనసమీకరణపై చర్చించారు. హైదరాబాద్ నగరంలోని అన్ని ప్రాంతాల నుంచి మాదిగలు, మాదిగ ఉపకులాలతో పాటు వర్గీకరణకు ప్రజాస్వామ్య బద్ధంగా మద్దతు ప్రకటిస్తున్న అన్ని వర్గాలు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలనీ కోరారు. గత 30 ఏళ్ల వర్గీకరణ ఉద్యమానికి ఇకనైనా ప్రభుత్వాలు పరిష్కారం చూపించాలనీ అన్నారు. మాదిగ సంఘాల కోఆర్డినేటర్ కుమార్ షాను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇసుకబాయి సంక్షేమ సంఘం అధ్యక్షులు గంధమల్ల రాజలింగం, గిరి, ముత్యాల గీతాదయాకర్, శారదా మల్లేష్, అనసూయ, నర్సింగరావు తదితరులున్నారు.





## శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో షెడ్డు నిర్మాణానికి భూమి పూజ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 24 : చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్ర లో శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం ఆవరణలో భూమి పూజ ఉదయం11 గంటలకు నిర్వహించడం జరిగింది. తధానంతరం అధ్యక్షుడు నాగిళ్ళ రామచంద్ర%శ్రీ% మాట్లాడుతూ పాత షెడ్డు తొలగించి నూతన షెడ్డు నిర్మాణం చేయడం జరుగుతుంది. ఈ షెడ్డు నిర్మాణానికి సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఉదరి శ్యామ్, చింతల ప్రభాకర్ రెడ్డి, ఉష్కాగుల శ్రీను కోశాధికారి కానుగు శేఖర్ ముదిరాజ్, సహాయ కార్యదర్శి తూర్పునూరి మల్లేష్ గౌడ్, ప్రచార కార్యదర్శి ఆరుట్ల లింగస్వామి, కార్యవర్గ సభ్యులు ఉదరి యాదయ్య, నకిరే కంటి శ్రీశైలం, చెవగోని మహేష్, చామకూర రాజయ్య, గౌరవ సలహాదారులు నాంపల్లి శ్రీనివాస్, ధర్మకర్తల మండలి బదుగు మాణిక్యం,ఆలయ పూజారి సంతోష్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు..

## పాఠశాలలలో మధ్యాహ్న భోజనానికి ప్రత్యేక వ్యవస్థ ఉండాలి

### ప్రధానోపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలి ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల



మిర్యాలగూడ, జనవరి 24 :-( వార్త మిర్రర్) : ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన హామీ ప్రకారము సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానము నే కొనసాగించాలి అని వరంగల్ ఖమ్మం నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శుక్రవారం మునుగోడు మండల కేంద్రంలో వివిధ ఉపాధ్యాయ ,అధ్యాపకులను కలిసి ఓట్లను అభ్యర్థించినారు ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మంత్రుల కమిటీని వేసిన ఇప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. ప్రధానోపాధ్యాయుడు అకాడమిక్ పని మాత్రమే ఉండాలి మధ్యాహ్న భోజనంతో బోధనకు దూరమవుతున్నారు, మధ్యాహ్న భోజనానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి, టీచర్లు తమ అవసరాల కోసం పెట్టుకున్న జిపిఎఫ్, జిఐఎస్ లోన్లు , సరెండర్ లీవులు బిల్లులు గత ఏడాది నుంచి పెండింగ్లో ఉన్నవి, పదవి విరమణ చేసిన ఉపాధ్యాయులకు రావలసిన బెనిఫిట్స్ వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఉద్యోగ విరమణ వయసు పెంచే ఆలోచనను విరివించు కోవాలి . ఆంధ్రప్రదేశ్లో ఇచ్చినట్లుగానే తెలంగాణలో కూడా స్పెషల్ టీచర్లకు నేషనల్ ఇంక్రిమెంట్ ఇచ్చి పెన్షన్ కు బెనిఫిట్ కల్పించాలని. నన్ను శాసనమండలికి గెలిపిస్తే అన్ని యజ మాన్యాలు ఎయిడెడ్ మోడల్ స్కూల్స్ గురుకుల కేజీబీవీ పాఠశాలల ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో పద్దు ద్వారా వేతనాలు చెల్లింపులు జరుపుటకు , యూనివర్సిటీ ,మెడికల్, అగ్రికల్చర్ ,వెటర్నరీ, ఇంజనీరింగ్, నవోదయ కేంద్ర పాఠశాలలో అధ్యాపకుల సమస్యలు ఎప్పటికప్పుడు పరి ష్కారము నకు కృషి చేస్తానని అన్నారు. జేఏసీ జిల్లా నాయకులు డాక్టర్ తోట నరసింహ చారి మాట్లాడుతూ పన్నాల గోపాల్ రెడ్డికి పూర్తి మద్దతు తెలియజేస్తున్నాము, విద్యార్థి దశ నుండి ఉద్యమ స్ఫూర్తి కలిగి అనేక సామాజిక ఉద్యమాలలో పాల్గొన్న ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు , గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణ పొందినప్పటికీ విద్యారంగా సమస్యల పట్ల స్పందిస్తూ పనిచేస్తున్నారు. ప్రశ్నించే గొంతుకు అయిన ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు పన్నాల గోపాల్ రెడ్డిని అధ్యాపక, ఉపాధ్యాయులు అందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరినారు ఈ కార్యక్రమంలో సాగర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బైరాపూర్ సైదులు దర్గా గంధోత్సవం

### ముఖ్య అతిథిగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్-సి.ఓ.ఓ సుంకిరెడ్డి

కల్వకుర్తి వెల్దండ జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:-వెల్దండ మండలం బైరాపూర్ గ్రామంలో జరుగుతున్న సైదులు దేవుడు(దర్గా) గందోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దర్గా వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే సైదులు దేవుని(దర్గా) గందోత్సవంలొ పాల్గొనడం ఆనందంగా ఉందని ఇలాంటి ఉత్సవాలు ఇంకా ఘనంగా జరుపుకోవాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ సంధర్బంగా గందోత్సవంలో పాల్గొన్న భక్తులు,గ్రామస్తులు మాట్లాడుతూ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సైదులు దేవుని దర్గా వద్దకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఐక్యత ఫౌండేషన్ ద్వారా రూ " 2.50.లక్షల రూపాయలతో రేకుల షెడ్ నిర్మాణం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఎల్లప్పుడు ఆ దేవుని ఆశీర్వాదాలు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులతో పాటు గ్రామస్తులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.








# ఎగ్జిబీషన్ సొసైటీ ఆధ్వర్యంలో తార్నాకలో ఘనంగా విద్యార్థుల స్పోర్ట్స్ మీట్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 24.... ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్-2025 ఆధ్వర్యంలో శుక్రవారం తార్నాకలోని సరోజిని నాయుడు వనితా ఫార్మసీ మహా విద్యాలయంలో ప్రత్యేకంగా విద్యార్థినీలకు గేమ్స్, స్పోర్ట్స్ మీట్ ను ఘనంగా నిర్వహించారు. ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షులు కె. నిరంజన్ ముఖ్యతిథిగా పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించారు. పది కళాశాలల నుంచి 330 మంది విద్యార్థినీలు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. వాలీబాల్, కోకో, కబడ్డీ, టెన్నికాయిట్,చెస్, క్యారమ్స్, టేబుల్ టెన్నీసు, షాట్పుట్, లాంగ్ జంప్, రన్నింగ్ తదితర పోటీలో విద్యార్థినీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ మహిళా విద్యను(గర్ల్స్ ఎడ్యుకేషన్) ప్రోత్సహించేందుకు ఎగ్జిబిషన్ సొసైటీ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. సొసైటీ ద్వారా వచ్చిన నిధులతో 20 కాలేజీలను నిర్వహిస్తున్నామన్నారు. సాయంత్రం జరిగిన బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమంలో ఫార్మసీ మహా విద్యాలయం చైర్మెన్ ప్రభా శంకర్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కన్వీనర్ మంజిత్ రెడ్డి, అనీల్ మిశ్రా, సుధీర్ చక్రవర్తి, మల్లికార్జున్ రెడ్డి ,ఉపాధ్యక్షులు కె.నిరంజన్, కార్యదర్శి సురేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డి. మోహన్ తదితరులున్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో "మీ సేవ" కేంద్రం ఏర్పాటు

వార్త మిర్రర్ జగిత్యాల నియోజకవర్గం ప్రతినిధి జనవరి 24 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మీసేవ కేంద్రాన్ని రాయికల్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు,విద్యార్థులు మీ సేవలో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీ సేవ కేంద్రం నిర్వాహకులు గంట్యాల ప్రవీణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## కె.జి.బి.వి ఉప్పుమడుగులో ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

వార్త మిర్రర్ జగిత్యాల నియోజకవర్గం ప్రతినిధి జనవరి 24 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కె.జి.బి.వి రాయికల్, ఉప్పు మడుగు పాఠశాలలో శుక్రవారం రోజున జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా గౌరవనీయులైన డి.ఈ.ఓ, జి.సి.డి-ఓ , పాఠశాల స్పెషల్ ఆఫీసర్, ఉపాధ్యాయినులు, మరియు విద్యార్థినులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నాటకం, పాటలు, నాట్యం మరియు ఉపాన్యాసాలు మొ, వాటితో అందరినీ అలరించడం జరిగింది. అలాగే విద్యార్థినిలకు ఈ కార్యక్రమంలో భాగంగా బహుమతులు అందజేయడం జరిగింది.



**విమానాశ్రయం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భారీ స్వాగతం పలికిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి గడ్డ నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి**

ఎల్బీనగర్, జనవరి 24: దావోస్ పర్యటన ముగించుకొని హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రూ. 1,78,950 కోట్ల రికార్డు స్థాయి పెట్టుబడులు తీసుకు రావడంపై ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, పార్టీ నాయకులు వర్షం వ్యక్తం చేశారు.



## విద్యాసంస్థల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

ఆమనగల్ ప్రతినిధి శివ జనవరి 24 వార్త మిర్రర్ : రంగారెడ్డి జిల్లా ప్రైవేట్ పాఠశాలల విద్యా సంస్థల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి అదేవిధంగా రాజ్యసభ సభ్యులు ఆర్ . కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు



## జిల్లా విద్యాశాఖాధికారి కి శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామివారి శాలువాతో ఘనంగా సన్మానం

వార్త మిర్రర్ జగిత్యాల నియోజకవర్గం ప్రతినిధి జనవరి 24 : జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి కేలావత్ రాము నాయక్ ను రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు గా నూతనంగా ఎన్నికైన సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి ని వేల్పుల స్వామి యాదవ్ శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామివారి శాలువాతో ఘనంగా సన్మానించి మిఠాయి తినిపించారు. గత రెండు సంవత్సరాల నుండి రావాల్సిన పదవ తరగతి స్పాట్ ఎమౌంట్, బిసి కుల గణన ఎమౌంట్ ఇప్పించాలని, ఎన్నికల ఈయల్స్ గూర్చి డి.ఈ.వో దృష్టి కి తీసుకుపోయారు. ఈ సందర్భంగా స్పాట్ ఎమౌంట్ కై రాష్ట్ర విద్యాశాఖకు వ్రాసి పంపామని, ఈయల్స్ ను ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికేట్స్ ఆధారంగా సంబంధిత డి.డి.వో లు జీవో 40 ప్రకారం మంజూరి చేయవచ్చని డిఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి చంద సత్యనారాయణ, జిల్లా శాఖ గౌరవ అధ్యక్షులు అన్నారంభట్ల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయానికి మారుపేరు కర్పూరి ఠాకూర్

**తెలంగాణలో ఇక మిగిలింది సమసమాజ స్థాపనే**

**కర్పూరి ఠాకూర్ స్ఫూర్తితో ఉద్యమిస్తాం**

**దాసు సురేశ్ , వ్యవస్థాపక అధ్యక్షులు బీసీ రాజ్యాధికార సమితి**






హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : జననాయక్ శ్రీ కర్పూరీ ఠాకూర్ 101 వ జయంతి కార్యక్రమాన్ని బాగ్ లింగంపల్లి లోని కేంద్ర కార్యాలయంలో బిసి రాజ్యాధికార సమితి వ్యవస్థాపకులు దాసు సురేశ్ బీసీ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.. పూలమాలలు సమర్పించి బలమైన నినాదాలు చేసారు..సమానత్వం రాజ్యాంగం ప్రసాదించిన బహుమతి కాదు,కానీ పోరాడి సాధించుకోవాల్సిన హక్కు అన్న కర్పూరీ ఠాకూర్ విధానాలను కొనియాడారు. తదనంతరం దాసు సురేశ్ మీడియా తో మాట్లాడుతూ సామాజిక న్యాయానికి మారుపేరు కర్పూరీ ఠాకూర్ అని అభివర్ణించారు .సామాజిక న్యాయం కోసం పోరాటం కేవలం నినాదం కాదు, అది బలహీన వర్గాల జీవన విధానమని ఆనాడే కర్పూరీ ఠాకూర్ వెల్లడించారని తెలిపారు.. కానీ అంచనాలకు అతీతంగా నేడు పేదలు ఇంకా పేదవారుగాను, ధనికులు ఇంకా ధనవంతులుగాను అవుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు . అన్ని రంగాలలో అందరికీ సమాన అవకాశాలు రావాలంటే బీసీ,ఎస్సీ,ఎస్టీలు ప్రజా ఉద్యమాలలో కలిసిస్ రావాలన్నారు. మన యువత సామర్థ్యాన్ని అన్లాక్ చేయడానికి మరియు సంఘాలను శక్తివంతం చేయటానికి విద్య కీలకం అనే నేపథ్యంలో కర్పూరి ఠాగూర్ ఉచిత విద్యాలయాలను ఏర్పాటు చేశారన్నారు. కర్పూరి ఠాగూర్ తన ప్రభుత్వంలో విద్య ఉద్యోగాలలో 1978లో 26% రిజర్వేషన్లను కల్పించడం ఆయన దూర దృష్టికి నిదర్శనం అన్నారు. అట్టడుగు వర్గాలకు అధికార వికేంద్రీకరణ జరిగితే బలమైన భారతదేశ నిర్మాణం జరుగతుందని అన్నారు. ఆ దిశగా బీసీ ప్రముఖులు,పెద్దలు అందరితో కలిసి నడుస్తూ వారి సహాయ సహకారాలతో బలమైన నాయకత్వాన్ని తెలంగాణలో,భారతదేశంలో నిర్మాణం చేసే దిశగా బీసీ రాజ్యాధికార సమితి ముందుకు సాగుతుందని దాసు సురేష్ అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిధిగా విచ్చేసిన బిసి రాజ్యాధికార సమితి మార్గదర్శకులు నారగోని మాట్లాడుతూసామాజిక న్యాయం,విద్య మరియు అట్టడుగు వర్గాల సాధికారత పట్ల కర్పూర ఠాగూర్ నిబద్ధత బీహార్ రాష్ట్రం మరియు దేశం మొత్తం మీద శాశ్వత ప్రభావాన్ని చూపిందన్నారు. గుడ్ గవర్నెన్స్ అంటే కేవలం వాగ్దానాలు చేయటం మాత్రమే కాదు,ఫలితాలను అందించటం మరియు ప్రజలకు సేవ చేయటం." అని కర్పూరి ఠాగూర్ సూచించిన మాటలను మీడియా ముఖంగా తెలియజేశారు. రాజకీయం ప్రజలకు సేవ చేసే సాధనంగా ఉండాలి : అంతేగాని అధికారం మరియు సంపాదన పొందే సాధనం కాదు". కాదని కర్పూర ఠాగూర్ మాటలను గుర్తుకు చేశారు. రెండుసార్లు బీహార్ కు ముఖ్యమంత్రిగా ఉన్న 26% రిజర్వేషన్ల వంటి మైలురాయి విధానాలను ప్రవేశపెట్టిన సామాజిక న్యాయానికి చాంపియన్ కర్పూర ఠాగూర్ అన్నారు. భారతదేశంలోని నాయకులకు మరియు విధాన రూపకర్తలకు ఠాకూర్ చిరస్థాయిగా నిలిచిన వారసత్వానికి భారతరత్న పురస్కారం నిదర్శనం అని, దాసు సురేష్ గారు ఠాగూర్ గురించి చెప్పారు. 12 శాతం మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాసెస్ కి ఇచ్చి భవిష్యత్తులో రాబోయే ప్రమాదం ముందుగా పసిగట్టిన మేధావి అన్నారు. బ్యాక్వర్డ్ క్లాసెస్ కి 8%, ఈ డబ్ల్యూ ఎస్ మూడు శాతం కేటాయించి చరిత్ర సృష్టించారు అన్నారు. నిజమైన వ్యక్తికి భారతరత్న ఇచ్చారన్నారు. కర్పూర ఠాగూర్ అడుగుజాడల్లో నడుస్తూ బానిసత్వం లో, అసమానతలతో ఉన్న మన సమాజ రాజకీయ మార్పుకు కృషి చేస్తున్నందుకు దాసు సురేశ్ తో అడుగులు కలుపుతూ బీసీ,ఎస్సీ,ఎస్టీలను బడుగు బలహీన వర్గాలను ఐక్యం చేస్తూ, తమ మద్దతును పూర్తిస్థాయిలో అందిస్తామని పెద్దలు నారగోని అన్నారు.సామాజిక న్యాయ ఉద్యమం, పేదలు, మహిళలు మరియు దళితులతో సహా అట్టడుగు వర్గాల హక్కుల కోసం వాదిస్తూ వివిధ సామాజిక న్యాయ ఉద్యమాలకు న్యాయకత్వం వహించారు అని నరగోని అన్నారు. అట్టడుగు ప్రజాస్వామ్యము అనగా అధికార వికేంద్రీకరణ మరియు అట్టడుగు ప్రజాస్వామ్యాన్ని ప్రోత్సహించాలని విశ్వసించాడు.ఇక్కడ నిర్ణయాధికారం స్థానిక సంఘాలకు ఇవ్వబడింది కర్పూర ఠాగూర్ వల్లనే అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బండారి పద్మావతి మాట్లాడుతూ, విద్యాసంస్థలు బీహార్ లో ఇతను స్థాపించిన పాఠశాలలు.ఉన్నత విద్యాసంస్థలు కళాశాలలద్వారా ఉచితవిద్య అందిస్తున్నారు ఇప్పటికీ అన్నరు.ఆ మహనీయుని ఆలోచనలు భారతదేశంలో మరియు వెలుపల ఉన్న సామాజిక మరియు రాజకీయ ఉద్యమాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గేష్,కిషోర్,నరేష్ సార్, కర్ణాకర్, రాధిక, భాగ్యలక్ష్మి, లక్ష్మి, శారదమ్మ, రవీందర్ సార్, నాగమణి, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.





# ఇటుకభట్టిలో వెట్టిచేస్తున్న వలస కార్మికులు, బాలకార్మికలకు విముక్తి కల్పించిన సబ్ కలెక్టర్ అమిత్, డిఎస్పీ రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ, జనవరి 24:-( వార్త మిర్రర్) : కనీస సౌకర్యాలు, కనీస వేతనాలు, కనీస ఆహారం లేకుండా ఇటుకభట్టిలో వెట్టిచేస్తున్న 12 మంది కార్మికులు, నలుగురు బాల కార్మికులకు విముక్తి కల్పించి వారి సొంత ప్రాంతాలకు పంపించినట్టు సబ్ కలెక్టర్ ఏం.నారాయణ్ అమిత్ తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ శివారులోని ఇటుక భట్టీ(తిరుమల బ్రిక్స్ కంపెనీ)లో పనిచేస్తున్న ఒడిస్సాకు చెందిన కార్మికుల పిల్లలు నలుగురు ఇటుక భట్టీల్లో పనిచేస్తున్నట్లు ఫిర్యాదు మేరకు తాను డిఎస్పి రాజశేఖర్ రాజు అధికారులు శుక్రవారం భట్టీలో తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా ఇటుక బట్టీలకు నాలా, ఎన్వోసీ తదితర అనుమతులు లేకపోవడం గమనించారు. కార్మికులు తెల్లవారుజామున3 గంటలకు లేచి పని చేస్తారని, వారికి ఉదయం 11 గంటలకు టిఫిన్, రాత్రి 11 గంటలకు పెడతారని ఒక మహిళా కూలీ అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేసిందన్నారు. భోజనం బాత్రూంలు, కరెంటు సౌకర్యాలు లేవని పిల్లలకు పాఠశాల సౌకర్యం కూడా లేదని గుర్తించినట్లు సబ్ కలెక్టర్ తెలిపారు. కార్మిక శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు ఇటుక భట్టీల నిర్వాహకుడు రమణపై గ్రామీణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. విముక్తి కలిగించిన కార్మికులను నల్గొండ శిశు సంరక్షణ శాఖ కేంద్రానికి తరించి, అక్కడ నుంచి వారి సొంత ప్రాంతాలకు తరలించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. తనిఖీల్లో భాగంగా రోజుకు నాలుగు గంటలు మాత్రమే నిద్రపోతూ వారానికి 400 మాత్రమే వేతనం స్వీకరిస్తున్నట్లు తేలిందన్నారు. భట్టి యజమానికి నోటీసు ఇవ్వనున్నట్టు సబ్ కలెక్టర్ తెలిపారు. ఇటుక భట్టికి వ్యవసాయేతర భూమి(నాలా)అనుమతి, పర్యావరణ, గ్రామపంచాయతీ అనుమతి, మైనింగ్, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్ఓసి) లేదని తెలిసిందన్నారు. చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు నోటీసు జారీ చేస్తామని, సంతృప్తికర సమాధానం రాకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



అదేవిధంగా మిర్యాలగూడ డివిజన్ పరిధిలో ఇటుకభట్టిల్లో పని చేసే కార్మికులకు కనీస వేతనాలు, సౌకర్యాలు కల్పించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో తనిఖీల్లో తహసీల్దార్ ఎన్.హరిబాబు, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అరుణ, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శేషారత్నం, రూరల్ ఎస్ఐ లోకేష్, ఆపరేషన్ స్మైల్ ఎస్ఐ శ్రీనివాస్ నాయక్, ఆర్ఐ రామకృష్ణ, సత్యనారాయన కన్నారు.

# నాయి బ్రాహ్మణ సేవా సంఘంలో కర్పూరి ఠాగూర్ 101వ జయంతి వేడుకలు

మిర్యాలగూడ జనవరి 24:-( వార్త మిర్రర్) : మడమ తిప్పని మహా నాయకుడు భారతరత్న జన నాయకుడు కర్పూరి ఠాగూర్ 101 వ జయంతి నీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ నాయి, గౌరవ అధ్యక్షులు జంపాల సత్యనారాయణ, జిల్లా నాయకులు ఎలుగ పల్లి కృష్ణమూర్తి, పట్టణ అధ్యక్షులు రాయించి నరసింహ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కర్పూరి ఠాగూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలోని సమిష్టిపూర్ జిల్లా పితాంజయ గ్రామంలో ఒక నిరుపేద నాయి బ్రాహ్మణ(మంగలి) కుటుంబంలో 1924లో జనవరి 24న గోకుల్ ఠాగూర్ రామ్ దులారీ దేవి దంపతులకు ఆయన జన్మనిచ్చారు.సమాజంలోని అణగారిన వర్గాల కోసం కర్పూరి ఠాగూర్ ఎప్పుడు శ్రమించే వారిని సామాజిక న్యాయం అనేది ఆయన జీవితాన్ని కాదు రాజకీయ వ్యవహారాలను కూడా నడిపించిన ప్రధాన శక్తి అనే ఆయన ప్రవేశపెట్టిన కర్పూరి ఫార్ములా సామాజిక సమానత్వానికి గట్టి పునాది వేసిందన్నారు.రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కొంటూనే సామాజిక న్యాయాన్ని స్థాపించడంలో ఆయన చూపించిన ధైర్యం అద్భుతం అని ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే ఆయన జీవితంలో ప్రధాన లక్ష్యంగా నిలిచిందన్నారు.దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి చురుకైన పాత్ర పోషించి మరణాంతరం 36 సంవత్సరాల తర్వాత దేశంలో అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న అందుకోవటం అనేది అత్యంత అరుదైన ఘనత అని అలాంటి గొప్ప వ్యక్తుల్లో ఒకరైన భారతరత్న కర్పూరి ఠాగూర్ అని,కర్పూరి ఠాగూర్ 1970-71 మరియు 1977-79 మధ్య రెండు పర్యాయాలు బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేశారని, ఆయన వెనకబడిన కులాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ రాజకీయ ఒత్తిళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొన్న



మహోన్నతమైన వ్యక్తి అని,సామాజిక న్యాయానికి అంకిత మైన ఆయన వెనుకబడిన వర్గాలలో విద్యా,ఉద్యోగ రంగాలలో వెలుగులు నింపారన్నారు.కర్పూరి ఠాగూర్ నాయకత్వం, సమానత్వానికి ప్రతికగా నిలిచి భారత రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎలగపల్లి కృష్ణమూర్తి,జంపాల పాండు,మేడిపల్లి సైదులు,మానియాస్ యాదగిరి, ఎలగపెల్లి రమేష్, నాగబెల్లియాదగిరి,ఆర్గనైజర్ శ్రీకాంత్,రాము, యువ రాజు,నాయి బ్రాహ్మణ పట్టణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో రాష్ట్రంలో మెరుగైన విద్యా సంస్కరణలు చేపట్టాలి

**మనిషిని మహోన్నత వ్యక్తిగా మార్చేది చదువే - డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : అంతర్జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ. పాఠశాల విద్యకు మరింత సమగ్రమైన విద్యా విధానాన్ని తీసుకొని, దేశంలో రాష్ట్రంలో మెరుగైన విద్య సంస్కరణలు చేపట్టాలని అన్నారు, మెరుగైన సమాజాన్ని సృష్టించడంలో విద్య యొక్క విలువను నొక్కి చెప్పే ఒక సంఘటన అంతర్జాతీయ విద్యా దినోత్సవం, ప్రపంచవ్యాప్తంగా పాటించే ఈ రోజు విద్య సార్వత్రిక ప్రాచుర్యతను పెంపొందించడానికి దాని పరివర్తన స్వభావతపై అవగాహనను పెంచడానికి, ఎవ్వరు వెనుకబడి పోకుండా ఉండేలా సమగ్రమైన సమానత్వ విద్యకు మద్దతు ఇవ్వడానికి అంకితం చేయబడిందని అన్నారు, మనిషి ఎదుగుదలను నిర్దేశించేది చదువు, మనిషిని మహోన్నత వ్యక్తిగా మార్చేది చదువు, ప్రపంచాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధం చదువు, అంతర్జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని అందరికీ విద్య అదే విధంగా కృషి చేయాలని అన్నారు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



## గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సును ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలి..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 24 : చౌటుప్పల్ మండల కేంద్రంలోని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో బోవుగాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు, మున్సిపాలిటీ పాలకవర్గ సన్మాన ఉత్సవ కార్యక్రమం శనివారం రోజున 10 గంటలకు ఘనంగా నిర్వహిoచడం జరుగుతుంది. చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలందరూ పాల్గొనాలని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు,గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్రెడ్డి ,అధికారులు అణాధికారులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,ప్రకృతి ప్రేమికులు వస్తున్నట్లు తెలిపారు.రేపు జరగబోవు ఏర్పాట్లను పరిశీలిస్తూ ఈ సందర్భంగా గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సును ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీపీ కృష్ణారావు, గాంధారి ప్రభాకర్,మండల అధ్యక్ష కార్యదర్శులు వెన్ రెడ్డి సంధ్య, ఉజ్జిని మంజుల,కోశాధికారి పోలోజు శ్రీలత,ఉపాధ్యక్షులు బొబ్బిలి సంధ్య,వనం మమత,రాజపేట శ్రీలత,ముతుకులోజు నీరజ, పోలోజు జయశ్రీ,ఝాన్సీ రాణి,స్వప్న,సింగిరెడ్డి రజిత,సువర్ణ లక్ష్మి,శారద,షామిని,కీర్తన,అండాలు,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందరికీ అందుతాయి: బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 24 : చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 13,వ వార్డులో ఏర్పాటు చేసిన గ్రామసభ సమావేశంలో బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సారధ్యంలో ప్రజలందరికీ పథకాలు చేరవేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం చేస్తున్న మంచిని గుర్తించి రాష్ట్రంలో అమలవుతున్నటువంటి అభివృద్ధి,ఏర్పడిన సంవత్సర కాలంలోనే అనేక పథకాలను పథకాలను అమలు చేసిన ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి ఎన్నికలలో ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసే ప్రతిపాదన పూర్తి అవుతున్న సందర్భంగా జనవరి 26 తారీకు నాలుగు పథకాలను ప్రజలకు అందించి ప్రభుత్వం ప్రజల కొరకై ప్రజా పాలనలో ప్రజల వద్దకే ప్రభుత్వమని మీ ముందుకు వచ్చాము అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,సందగళ్ళ సతీష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తోర్పునూరి రవి గౌడ్, వర్కాల వెంకట్ కుమార్, చేవగోని వెంకటేశం గౌడ్, తోర్పునూరు మల్లేశం,తోర్పునూరి బాబు,మార్గం నరసింహ, లింగస్వామి, నాగరాజ్,అశోక్,రాకేష్, శ్రీశైలం, ఎర్రసాని శేఖర్, తదితరులు పాల్గొన్నారు.




## ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శులుగా దాసరి ప్రకాష్, తీగుళ్ల శ్రీనివాస్, ఎన్నిక

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 24 : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ 24వ మండల మహాసభ లో చౌటుప్పల్ లో నిర్వహించడం జరిగింది. మహాసభలలో మండల అధ్యక్ష కార్యదర్శులు గా దాసరి ప్రకాష్ తీగుళ్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు.వారు మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలో ఉన్న విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తామన్నారు ప్రధానంగా చౌటుప్పల్ మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం మరియు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ ఉద్యమాలు ఉదృతం చేస్తామని అన్నారు.అదేవిధంగా మోడల్ స్కూల్ నుండి చౌటుప్పల్ హైవే వరకు సీసీ రోడ్డు నిర్మించాలని పలుమార్లు మేము అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వెంటనే సిసి రోడ్ నిర్మించాలని ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించి మౌలిక సదుపాయాలు కల్పించాలని అదేవిధంగా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా గాని విద్యాశాఖ మంత్రి నేటికీ నియమించిన పరిస్థితి లేదు తక్షణమే విద్యాశాఖ మంత్రి నియమించాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం చేయని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఉచ్చరించారు..

# ఏఎస్‌రావునగర్ డివిజన్ బిజెపి అధ్యక్షురాలిగా తుమ్మల సంధ్యా నర్సిరెడ్డి

కాప్రా,వార్త మిర్రర్,జనవరి 24:భారతీయ జనతా పార్టీ డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షురాలుగా తుమ్మల సంధ్యా నర్సిరెడ్డిని నియమించారు.ఈ సందర్భంగా సంధ్యా రెడ్డి మాట్లాడుతూ తనను అధ్యక్షురాలుగా నియమించిన రాష్ట్ర ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్,ఎంపీ ఈటల రాజేందర్,జిల్లా ఎన్నికల అధికారి ఆచారి కి కృతజ్ఞతలు తెలిపారు.తనపై విశ్వాసంతో డివిజన్ అధ్యక్షురాలి బాధ్యతలను అప్పగించినందుకు డివిజన్లో అందరినీ కలుపుకొని ముందుకెళ్తానని,పార్టీ పటిష్టతకు, అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గం లో ఏఎస్ రావు నగర్ డివిజన్ బిజెపి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేలా కృషి చేస్తానని,గత జిహెచ్ఎంసి కార్పొరేషన్ ఎన్నికల్లో రెండవ స్థానంలో నిలిచిన బిజెపిని ఈసారి విజయం సాధించేలా పార్టీ శ్రేణుల సహాయ సహకారాలతో కృషి చేస్తామన్నారు.అదేవిధంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఈనెల 26వ తేదీన 76వ గణతంత్ర దినోత్సవాన్ని డివిజన్లో ప్రతి బూతులో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి అంబటి వెంకటాచలం,జిల్లా కార్యవర్గ సభ్యులు జీవీఎన్ రావు,సీనియర్ నాయకులు



ఉమా శ్రీధర్,సంపత్ రావు,దశరథ్,రణం సిద్దు, శివకామేశ్వరి,రాధికా రెడ్డి,సందీప్,సోమేశ నాయుడు,రాజు యాదవ్,దేవా,ఆర్కే మూర్తి,వేణుగోపాల్,నర్సిరెడ్డి,వరుణ్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు సంధ్యారెడ్డిని అధ్యక్షురాలుగా ఎన్నుకున్న సందర్భంలో సంధ్యారెడ్డిని సత్కరించి అభినందనలు తెలిపారు.టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

# వ్యవసాయ యోగ్యమైన భూములన్నిటికీ రైతు భరోసా ఇస్తాం

## రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇచ్చి ఆదుకుంటాం

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





కొండ మల్లేపల్లి జనవరి 24 వార్త మిర్రర్ : కొండ మల్లేపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లురేషన్ కార్డులు అర్హత కల్గిన వారి జాబితా ఆమోదించుకొనుట కొరకు గ్రామ సభ నిర్వహణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఏఎస్పీ మౌనిక, ఆర్డీఓ రమణా రెడ్డి గారితో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుంది. గ్రామాల్లో గ్రామ సభలు ,వార్డు సభలు జరుగుతుండడంతో అక్కడికి వెళ్లి అధికారుల వద్దకు రేషన్ కార్డులు రానివారు కానీ ,ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో గ్రామ సభల్లోనే ఎంపిక చేయనున్నారు. ఎవరికైనా అర్హత ఉండి రానివారు ఉంటే గ్రామ సభలో అప్లికేషన్ లు పెట్టుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు అని రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 10 వేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగింది. దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇప్పటికే అమలు చేస్తున్న పథకాల మాదిరి జనవరి 26న మరో 4 పథకాలు ప్రారంభం కానున్నాయి. కింది స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రేషన్ కార్డుల ,ఇందిరమ్మ ఇళ్ల పై జరుగుతున్న తప్పుడు సమాచారం పై ప్రజల్లో అవగాహన కల్పించాలి. దేవరకొండ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం త్వరలో దేవరకొండలో ఉన్న 100 పడకల ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రి గా చేయబోతున్నాం అన్నారు. డిండి ఎత్తిపోతల పథకానికి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకి నీటిని తీసుకోవడానికి మంత్రి వర్గం ఆమోదించి, 18 కోట్ల 60 లక్షల రూపాయలు మంజూరు చేసి జీవో నెం.11/2025 ను రిలీజ్ చేయడం జరిగిందని అన్నారు.డిండి ఎత్తిపోతల పథకం పూర్తి చేయుటకు సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, ఇరిగేషన్ శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డీ కి రైతన్నల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఏఎస్పీ మౌనిక, ఆర్డీఓ రమణా రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజి ఎంపీపీ రేఖ శ్రీధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు,మాజి జడ్పీటీసీ సలహాదారుడు యుగంధర్ రెడ్డి, ఎంపిడిఓ,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు,గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దు

## టిపీసీసీ మీడియా & కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ నర్రబాలు



దేవరకొండ జనవరి 24 వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాలు రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల విషయంలో ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని ప్రతిపక్షాల చెప్పుడు మాటలు నమ్మవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి జరుగుతుందని ముఖ్యమంత్రి నాయకత్వంలో ఈ పథకాలు ప్రజాపాలనలో అన్ని పార్ధ దర్శకంగా న్యాయం జరుగుతుందని టిపీసీసీ మీడియా & కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ నర్రబాలు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా గత బి ఆర్ ఎస్ 10 సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా అయినా ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు.రాష్ట్రంలో ఏ ఒక్క గ్రామంలో కూడా డబల్ బెడ్ రూమ్ ఆశ చూపి ఒక్క ఇల్లు కూడా పేదలకు ఇచ్చిన పాపాన పోలేదు, ఇప్పుడు టిఆర్ఎస్ నాయకులు రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాల తీరును చూసి ఎక్కడ డిపాజిట్లు కోల్పోతామని భయంతో ప్రజలపై ముసలి కన్నీరు ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా మొట్టమొదటిసారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేల రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఇవ్వడం రాష్ట్రంలో కౌలురైతులకు న్యాయం జరుగుతుందని, రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, గృహ లక్ష్మి పథకం ద్వారా సబ్సిడీ గ్యాస్ ప్రతి ఇంటికి 2 యూనిట్లలోపు ఉచిత కరెంటు, సన్న ఓట్లకు 500 రూపాయల బోనస్, ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుంచి 10 లక్షల వరకు పెంచుకోవడం, ముఖ్యంగా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే 55 ఉద్యోగాలు భర్తీ చేయడం ఇవన్నీ పథకాలు అమలవుతున్న తీరును చూసి రాష్ట్రంలో రైతులు, పేదలు, సబ్బండ వర్గాలు ప్రజలందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో సంతోషంగా ఉన్నారని అన్నారు.

# దక్షిణ మధ్య రైల్వే ,ప్రిన్సిపాల్ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజనీర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి.వి.మురళీకృష్ణ, ఐఆర్ఎస్ఎస్ఈ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 24... దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజనీర్ (పిసిఎస్టీఈ)గా పి.వి. మురళీ కృష్ణ గారు నేడు అనగా జనవరి 24, 2025న బాధ్యతలు స్వీకరించారు. పి.వి. మురళీ కృష్ణ ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీర్స్ (ఐఆర్ఎస్ఎస్ఈ) లో 1990 బ్యాచ్ కు చెందినవారు. పి.వి. మురళీ కృష్ణ గారు చెన్నైలోని ప్రీమియర్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి) పూర్వ విద్యార్థి, అనంతరం 1990లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ లో పట్టభద్రుడయ్యాడు. అదే ఏడాది ఐఆర్ఎస్ఎస్ఈకి ఎంపికయ్యారు. ప్రతిష్టాత్మక ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్బీ), హైదరాబాద్ నుండి స్ట్రాటజిక్ మేనేజ్‌మెంట్‌లో అడ్వాన్స్‌డ్ కోర్సును కూడా పి.వి. మురళీ కృష్ణ పూర్తి చేశారు. 1994లో బెంగళూరు డివిజన్‌లోని దావణగెరెలో అసిస్టెంట్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజనీర్‌గా తన మొదటి పోస్టింగ్‌తో దక్షిణ రైల్వేలో ఆయన తన ఉద్యోగ వృత్తి ప్రారంభమైంది. 1996 మరియు 2007 మధ్య దక్షిణ రైల్వే పరిధిలోని చెన్నై డివిజన్ లో డివిజనల్ సిగ్నల్, టెలికాం ఇంజనీర్,ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ అనేక ముఖ్యమైన పనులను నిర్వహించారు. అలాగే సీనియర్ డివిజనల్ సిగ్నల్ అండ్ టెలికం ఇంజనీర్, చెన్నై మరియు ప్రాజెక్ట్స్, డిప్యూటీ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికం ఇంజనీర్‌గా విధులు నిర్వహించారు . అనంతరం 2007 మరియు 2012 సికింద్రాబాద్‌లో జనరల్ మేనేజర్,ప్రాజెక్ట్స్‌గా రైల్‌టెల్ కార్పొరేషన్‌లో డిప్యుటేషన్‌పై చేరారు . ఈ ఐదేళ్లు విజయవంతంగా తన విధులు నిర్వహించారు. భారతీయ రైల్వేల కోర్ సిగ్నల్ అండ్ టెలికాం రంగంలో సాంకేతిక శిక్షణ లో అపారమైన అనుభవంతో 2012లో అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన ఇండియన్ రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీరింగ్, టెలికమ్యూనికేషన్ (ఇరిసెట్ ) సికింద్రాబాద్‌లో ప్రొఫెసర్‌గా చేరేందుకు దోహదపడింది . పి.వి. మురళీ కృష్ణ దక్షిణ రైల్వేకు తిరిగి వచ్చి మధురై డివిజన్‌లో అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్‌గా పనిచేశారు. పోదనూరులోని ఎస్ అండ్ టీ వర్క్‌షాప్‌కు చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్ , చీఫ్ సిగ్నల్ ఇంజనీర్ , చీఫ్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజనీర్ మరియు దక్షిణ రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజనీర్‌గా నియామకమయ్యారు . 2007లో దక్షిణ మధ్య రైల్వేలో రికార్డు స్థాయిలో 2000 కి.మీ. పొడవున్న ఆప్టిక్ ఫైబర్ కేబుల్ ( ఓ ఎఫ్ సి ) వేయడంలో తన వృత్తిపరమైన విజయాలలో అత్యున్నత స్థానం, ఇది జోన్‌లో ఇబ్బందులు లేని టెలికాం కనెక్టివిటీకి బెంచ్‌మార్క్‌గా నిలిపింది . దక్షిణ మధ్య రైల్వే దక్షిణ రైల్వేలను కలుపుతూ దక్షిణ ప్రాంతంలో డెన్స్ వేవ్‌లెంగ్త్ డివిజన్ మల్టీప్లెక్సింగ్ ( డి డబ్ల్యు డి ఎం ), నెక్స్ట్ జెన్ నెట్‌వర్క్ (ఎన్ జి ఎన్)లను ప్రారంభించే పనులను అయన వృత్తిలో మరో కీలక మైలురాయి. ఈ సాంకేతికత ఒకే ఫైబర్ ఆప్టిక్ కేబుల్ ద్వారా బహుళ కమ్యూనికేషన్ ఛానెల్‌లను ప్రసారం చేయడానికి వీలు కల్పిస్తుంది .ఇది రైల్వేలలో కమ్యూనికేషన్ టెక్నాలజీలో అంతిమంగా పరిగణించబడుతుంది. 2012లో సికింద్రాబాద్‌లో రైల్‌టెల్ డేటా సెంటర్ రూపకల్పన, కీలకమైన నిర్ణయాలలలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఇది రైల్వే వ్యవస్థ యొక్క టెలికమ్యూనికేషన్ బలాన్ని బాగా పెంచింది.1996 మరియు 2002 మధ్య చెన్నైలోని ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్‌లో డివిజనల్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజనీర్‌గా ఆయన పనిచేసిన కాలంలో, లక్షద్వీప్ దీవులైన మినికాయ్, కవరట్టి మరియు అగట్టిలలో పి ఆర్ ఎస్ టెర్మినల్స్‌ను ప్రారంభించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు . ఈ ద్వీపసమూహ ప్రజలకు భారతీయ రైల్వే నెట్‌వర్క్‌ను అనుసంధానం చేసారు . పోదనూర్‌లోని ఎస్ అండ్ టి వర్క్‌షాప్ కు ముఖ్య అధికారిగా విధులు నిర్వహించారు.పి.వి. మురళీ కృష్ణ ఈ పదవీకాలంలో వర్క్‌షాప్‌కు 05 ఇంటిగ్రేటెడ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ( ఐ ఎం ఎస్ ) సర్టిఫికేషన్‌లను అందుకుంది. ఇలా అప్పటి కాలంలో భారతీయ రైల్వేలపై ఉన్న ఏకైక వర్క్‌షాప్ గా గుర్తింపు పొందింది. సికింద్రాబాద్‌లోని ఇరిసెట్ లో పి వి %ూ.ఎ%. మురళీ కృష్ణ తర్ఫీదు శిక్షణ ద్వారా అనేక మంది ఐ ఆర్ ఎస్ ఎస్ ఈ ప్రొబెషనర్లు ప్రయోజనం పొందారు. ఈ శిక్షణ కేంద్రంలో 2012 నుండి 2016 మధ్య నాలుగు సంవత్సరాలు ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించారు. తన పదవీకాలంలో ఇరిసెట్ లో అత్యంత ఆధునిక సిగ్నల్ ల్యాబ్‌ను కూడా రూపొందించారు. పి వి . మురళీ కృష్ణ ప్రకృతి ప్రేమికుడు మరియు ఛాయాచిత్ర పట్ల ఆసక్తి వున్నా అధికారి . తన తీరిక సమయంలో అయన అభిరుచి ప్రకారం వాటిని నిర్వహించేవారు. వృత్తిపరమైన కెరీర్ సవాళ్లను స్వీకరించడానికి ధ్యానాన్ని ప్రధాన అంశంగా గుర్తించి, ఆధ్యాత్మిక కార్యకలాపాలకు సమయాన్ని వెచ్చించేవారు. అలాగే ఫిట్‌నెస్ గా వుండడం వల్ల మంచి ఆరోగ్యంతో పాటు వృత్తిపరమైన మరియు వ్యక్తిగత జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను ను సమతుల్యం చేసుకునేందుకు దోహదపడుతుందని భావిస్తారు. పి సి ఎస్ టి ఈ,ఎస్ సి ఆర్ గా సౌరభ్ బందోపాధ్యాయ విధులు నిర్వహించే సమయంలో ఎస్ సి ఆర్ కవచ్ – హై టెక్నాలజీ రైలు రక్షణ వ్యవస్థ ను విస్తరించడంలో పి.వి. మురళీ కృష్ణ విజయవంతంగా కృషి చేసారు. ఎల్ టి ఈ రైల్వేలో సమాచార వ్యవస్థను మూల్యాంకనం చేసేందుకు అలాగే రైలు కార్యకలాపాలకు సంబంధించిన ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ ప్రధాన ఇన్‌పుట్‌లుగా ప్రారంభించడం వంటి కీలక సమయంలో పి.వి. మురళీ కృష్ణ ఈ బాధ్యతలు చేపట్టారు.




# నేటి సమాజంలో బాలికలు అన్నిరంగంలో రాణించాలి: ట్రాఫిక్ ఎస్ఐ ఆంజనేయులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 24 : నేటి సమాజంలో బాలికలు అన్నిరంగంలో రాణించాలని చౌటుప్పల్ ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా పాలకూర్ల శివయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గల గాంధీ పార్క్ వద్ద ఉన్న ప్రతిభవకేషనల్ జూనియర్ కళాశాలలో క్విజ్ పోటీ పరీక్షలు నిర్వహించారు. గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు నగదు బహుమతితో పాటు మహనీయుల పుస్తకాలను ట్రాఫిక్ ఎస్ఐ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, వారు ఉన్నత చదువులు చదివి, తల్లిదండ్రులకు,ఉన్న ఊరుకు,చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకూర శివయ్య ఫౌండేషన్ చైర్మన్ పాలకూర మురళి, ఆర్ టి ఐ జిల్లా అధ్యక్షులు దబ్బాటి శేఖర్ గౌడ్, కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, కళాశాల అధ్యాపక బృందం బి పూజ, డి పూజ, శ్వేత, సంధ్య, తదితర విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలి: ట్రాఫిక్ సిఐ విజయమోహన్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 24 : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని చౌటుప్పల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ మోహన్ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గల గాంధీ పార్కు వద్ద ఉన్న ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ట్రాఫిక్ పైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. మైనర్లు ఎవరూ కూడా వాహనాలు నడపొద్దని విద్యార్థులకు సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనదారుడు కి కచ్చితంగా లైసెన్స్, వాహనానికి సంబంధించిన పత్రములు ఉండవలెనని తెలిపారు. బస్సులో ప్రయాణం చేసే విద్యార్థులు ఎవరైనా ఫుట్ బోర్డు చేయొద్దని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మద్యం సేవించి వాహనం నడపద్దని వారి తల్లిదండ్రులకు తెలపాలని సూచించారు. కుటుంబంలో కుటుంబ పెద్దకు ఏదైనా ప్రమాదం సంభవించినట్లయితే ఆ కుటుంబం అనాథల అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ.అధిక స్పీడుతో ప్రయాణం చేయొద్దని అన్నారు. ఆర్టిఐ జిల్లా అధ్యక్షులు దబ్బా టి శేఖర్ గౌడ్, ట్రాఫిక్ ఎస్ఐ ఆంజనేయులు, కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, అధ్యాపక బృందం బి పూజ డి పూజ శ్వేత సంధ్య తదితర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ను పరామర్శించిన జింకల మల్లేష్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 24.... గుండెపోటుకు గురై చికిత్స పొందిన అనంతరం నగరానికి చేరుకున్న సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తిగుళ్ల పద్మారావు ను టిఆర్ఎస్ నగర నాయకులు జింకల మల్లేష్ స్వగృహంలో పరామర్శించారు. పద్మారావు గౌడ్ అస్వస్థకు గురైన తీరును అడిగి తెలుసుకున్నారు, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించి విశ్రాంతి తీసుకుని త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.




# కార్మిక కర్షక నాయకుడు స్వర్గీయ హన్మంతు చంద్రన్న

## చంద్రన్న పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు హన్మంతు వెంకటేష్ గౌడ్

దేవరకొండ జనవరి 24 వార్త మిర్రర్ : దేవరకొండ మాజీ సర్పంచ్ స్వర్గీయ హన్మంతు చంద్రన్న 20 వర్ధంతి సందర్భంగా దేవరకొండ పట్టణంలోని వారి కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంద్రన్న పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు హన్మంతు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కార్మిక కర్షక నాయకుడు స్వర్గీయ హనుమంతు చంద్రన్న అని స్మరించుకున్నారు. వారిని కార్మికులు మరియు పేద ప్రజలు డ్రైవర్ చంద్రన్న అని కూడా పిలిచేవారని తెలిపారు. పేదలకు ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందించి వారి కష్టాలను అర్థం చేసుకొని ఆర్థికంగా సహాయం చేసే మహోన్నత వ్యక్తి స్వర్గీయ చంద్రన్న అని అన్నారు. లారీ ఓనర్స్ కు ఏమైనా ఇబ్బంది అయినప్పుడు వెంటనే స్పందించి వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేవారు అని తెలిపారు. దేవరకొండ లో సర్పంచ్ గా ఉన్నప్పుడు పేద ప్రజలకు అన్ని విధాలుగా ఆదుకొని పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. అదేవిధంగా స్వర్గీయ హన్మంతు చంద్రన్న 20 వ వర్ధంతి సందర్భంగా కోదండ రామాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ,ప్రజా ప్రతినిధులు, నాయకులు, చంద్రన్న పౌండేషన్ సభ్యులు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.